


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 44 | మంగళవారం 14 జూలై 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## హెలికాప్టర్ మెషిన్‌గన్‌ను నేల పై కాల్చే ప్రయత్నం.. చివరికి ఏమైందంటే..

జులై 13 వార్త సాక్ష్యం

యాక్‌బీ–12.7 రోటరీ మెషిన్‌గన్ అదుపుతప్పినట్లు కనిపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అత్యంత శక్తిమంతమైన యాక్‌బీ–12.7 మెషిన్‌గన్‌ను వాస్తవానికి సోవియట్ కాలం నాటి ఎంఐ–24 హెలికాప్టర్ ముందు భాగంలో అమర్చేందుకు రూపొందించారు. అయితే, వైరల్ అవుతున్న వీడియో ప్రకారం.. రష్యాకు చెందిన సైనికులు ఓ వాహనం -మిగతా2లో




## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్.. జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!

- అమెరికా, యూరప్ నేతలే లక్ష్యంగా హిట్‌లిస్ట్ ప్రచురించిన ఇరాన్ పత్రిక
- అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగానే ఈ జాబితా అంటూ ప్రకటన
- జాబితాలో ట్రంప్, నెతన్యాహు, మెక్రాన్ సహా 13 మంది ప్రముఖులు


2

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ


2

జులై 13 వార్త సాక్ష్యం

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు.

## శుభాంశు శుక్లాను యువత ఆదర్శంగా తీసుకోవాలి: సజ్జనార్



జులై 13 వార్త సాక్ష్యం

భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, వ్యోమగామి శుభాంశు శుక్లాను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ పిలుపునిచ్చారు. 41 ఏళ్ల విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారని కొనియాడారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుభాంశు శుక్లా రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకాన్ని సజ్జనార్ ఆవిష్కరించారు. -మిగతా2లో

## శ్రీశైల నియోజకవర్గంలో టిడిపి పార్టీలోకి- బంగారాలు చేరికలు-!?

2

-ముమ్మరంగా కొనసాగుతున్న రహస్య రాజకీయ మంతనాలు

-అతి త్వరలోనే వైసిపి పార్టీ వీడి టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం

-శ్రీశైలం నియోజకవర్గం లో మారుతున్న తాజా రాజకీయాలు

-పదవులు ఆశించకుండా పార్టీలో కష్టపడే వారికే ప్రత్యేక గుర్తింపు

-నియోజకవర్గంలో ఎటు చూసినా రాజకీయ చర్చలే

-సొంత గూటికే చేరుకుంటున్న వైసిపి పార్టీ కీలక రాజకీయ నేతలు

-టిడిపి పార్టీకి పెద్ద ఎత్తున పెరుగుతున్న ప్రజా రాజకీయ ఆదరణ

-టిడిపి పార్టీలో చేరేందుకు నువ్వా- నేనా అంటూ వైసిపి నేతల పోటీ

## పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్: 2027 మార్చికి జాతికి అంకితం చేస్తామన్న సీఎం చంద్రబాబు

జులై 13 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అనంతరం అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, ప్రభుత్వ లక్ష్యాలను ఆయన వెల్లడించారు. 2026 ఆగస్టు 14న, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒకరోజు ముందు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేసి చారిత్రక ఘట్టానికి శ్రీకారం -మిగతా2లో



## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ


2

-తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

-హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం

- కిషన్ రెడ్డి, రాంచందర్ రావు సహా పలువురు నేతలతో 2 రోజుల యాత్రకు శ్రీకారం

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్,లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

## వరుస పేపర్ లీక్‌ల పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

భారత విద్యా వ్యవస్థ పై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ సోమవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ విద్యా వ్యవస్థ ప్రస్తుతం నిజాయతీ లేని దోపిడీ యంత్రాంగంగా మారిందని ఆయన ఆరోపించారు. వరుసగా జరుగుతున్న ప్రశ్నపత్రాల లీకులు, అవినీతిపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఎంపీ రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లేని వ్యవస్థ అనే పదాలు తనవి కాదని రాహుల్ అన్నారు. అవి భారత విద్యా వ్యవస్థ గురించి విద్యార్థులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలని పేర్కొన్నారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయాల్సిన వ్యవస్థ.. వారిని, వారి కుటుంబాలను అప్పులు, మానసిక ఒత్తిడి, నిరాశల వైపు నెడుతోందని ఆయన ఆరోపించారు. దేశంలో కొనసాగుతున్న అవినీతే పేపర్ లీక్ మాఫియాకు కారణమైందని రాహుల్ విమర్శించారు. పోటీ పరీక్షల కోసం సంవత్సరాల తరబడి కష్టపడిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ఈ మాఫియా ఒక్కసారిగా నాశనం చేస్తోందని ధ్వజమెత్తారు. వీటన్నింటినీ చూస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికే ఈ అంశంపై కేంద్రం ముఖం చాటేస్తోందన్నారు. అలాగే దీనిని ప్రశ్నించాల్సిన మీడియా కూడా దీర్ఘకాలంగా మౌనంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. దేశ విద్యా రంగంలో విప్లవం అవసరమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో విద్యార్థులంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జులై 17న డెహ్రాడూన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి హాజరై విద్యార్థుల గొంతుకను మరింత బలంగా వినిపిద్దామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఛాత్రోన్ కీ గూంజ్ రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన లింక్‌ను ఎంపీ రాహుల్ గాంధీ తన పోస్టులో షేర్ చేశారు.

# శుభాంశు శుక్లాను యువత ఆదర్శంగా తీసుకోవాలి: సజ్జనార్

Axiom-4 మిషన్‌లో పైలట్‌గా పాల్గొని శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ఆయన రచించిన 'ద సెకండ్ ఆర్బిట్' పుస్తకంలో అంతరిక్ష యాత్రలో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పొందుపరిచారని తెలిపారు. శుభాంశు శుక్లా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని సీపీ సజ్జనార్ ఆకాంక్షించారు.

**యువత కోసం ఈ పుస్తకాన్ని రచించాను: శుభాంశు శుక్లా**

అంతరిక్షం వరకు తన ప్రయాణం వెనుక ఉన్న అనుభవాలను దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు శుభాంశు శుక్లా తెలిపారు. హైదరాబాద్‌లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకుంటే ఎలాంటి లక్ష్యం అయినా సాధించవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శుభాంశు శుక్లా సమాధానాలు ఇచ్చారు. అంతరిక్ష యాత్రకు సంబంధించిన తన అనుభవాలను వారితో పంచుకున్నారు.

# హెలికాప్టర్ మెషిన్‌గన్‌ను నేల పై కాల్చే ప్రయత్నం.. చివరికి ఏమైందంటే..

అత్యంత శక్తిమంతమైన యాక్‌బీ-12.7 మెషిన్‌గన్‌ను వాస్తవానికి సోవియట్ కాలం నాటి ఎంఐ-24 హెలికాప్టర్ ముందు భాగంలో అమర్చేందుకు రూపొందించారు. అయితే, వైరల్ అవుతున్న వీడియో ప్రకారం.. రష్యాకు చెందిన సైనికులు ఓ వాహనం పై యాక్‌బీ-12.7 మెషిన్‌గన్‌ను అమర్చారు. ఓ సైనికుడు దానిని కాల్చేందుకు సిద్ధమవగా.. మరో జవాన్ పక్కన నిల్చున్నాడు. ట్రిగ్గర్ నొక్కగానే భారీ రీకాయిల్ కారణంగా గన్ అదుపుతప్పింది. ఓ వైపు బుల్లెట్ల వర్షం కురుస్తుండగా.. మరోవైపు గన్ అత్యంత వేగంగా తిరగడం ప్రారంభించింది. దానిని ఆపేందుకు సైనికుడు గట్టిగా పట్టుకోగా.. మెషిన్‌గన్ వేగానికి అతను ట్రక్ నుంచి కిందపడిపోయాడు. మరో సైనికుడి వైపు బుల్లెట్లు దూసుకెళ్లగా.. అతను వెంటనే కింద కూర్చొని తప్పించుకున్నాడు. అనంతరం యాక్‌బీ-12.7 రోటరీ మెషిన్‌గన్ దానంతట అదే ఆగిపోయింది. ఇదంతా క్షణాల్లోనే జరిగిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ కావడంతో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది. ఈ వీడియో నిజంగా రష్యాకు చెందినదా లేదా?, ఎప్పుడు, ఎక్కడ జరిగింది? ఇందులో ఎవరైనా గాయపడ్డారా? అనే విషయాల పై ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం విడుదల చేయలేదు. అలాగే జాతీయ మీడియా కూడా దీనిని ధ్రువీకరించడం లేదు. అయితే, ఇది డ్రోన్లను ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన రష్యా మొబైల్ ఫైర్ గ్రూప్ శిక్షణ సందర్భంగా జరిగిన సంఘటన కావచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కాగా, యాక్‌బీ-12.7 మెషిన్‌గన్‌ను ఎంఐ-24 యుద్ధ హెలికాప్టర్ ముందు భాగంలో అమర్చుతుంటారు. హెలికాప్టర్‌లో ఉండే బలమైన మౌంటింగ్ వ్యవస్థ భారీ రీకాయిల్‌ను తట్టుకునేలా ఉంటుంది. కానీ, అత్యంత శక్తిమంతమైన ఆ ఆయుధాన్ని వాహనంపై అశాస్త్రీయంగా అమర్చడంతో ప్రమాదకర పరిస్థితి ఏర్పడినట్లు నిపుణులు భావిస్తున్నారు.

# ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్.. జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!

ఇరాన్‌లో ఓ ప్రముఖ వార్తాపత్రిక ప్రచురించిన కథనం అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ దేశాల అధినేతలే లక్ష్యంగా ఒక 'హిట్‌లిస్ట్'ను ఆ పత్రిక విడుదల చేసింది. రాజధాని టెహ్రాన్ అధికార వర్గాల ఆధ్వర్యంలో నడిచే 'హమ్‌షహ్రీ' అనే వార్తాపత్రిక 13 మంది విదేశీ నేతల ఫొటోలతో కూడిన ఒక ఇన్ఫోగ్రాఫిక్‌ను నిన్న రాత్రి ఆన్‌లైన్‌లో ప్రచురించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య యుద్ధం మొదటి రోజున అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన కుమారుడు మొజ్తబా ఖమేనీ ప్రతీకార ప్రతిజ్ఞ చేశారు. "ప్రతీకారం తీర్చుకోవడం మా జాతి సంకల్పం. అది కచ్చితంగా నెరవేరుతుంది. జాబితాలో పేర్లున్న ఈ నేరస్థులు.. మంచం మీదే ప్రశాంతంగా చనిపోవాలన్న కోరికను తమతో పాటే సమాధిలోకి తీసుకువెళతారు" అని తన తండ్రి అంత్యక్రియల తర్వాత మొజ్తబా హెచ్చరించారు. అయితే, ఆయన తన సందేశంలో ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. 'హమ్‌షహ్రీ' పత్రిక విడుదల చేసిన జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌ల పేర్లు ఉన్నాయి. వీరితో పాటు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. అయితే, పత్రిక ప్రింట్ ఎడిషన్‌లో ఈ జాబితా కనిపించకపోవడం గమనార్హం. ఇది కేవలం పత్రిక ప్రచురించిన జాబితానే తప్ప, ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది కాదని తెలుస్తోంది. యుద్ధ సమయంలో తమ భూభాగం పై జరిగిన దాడులను ఖండించడంలో యూరప్ దేశాలు విఫలమయ్యాయని, అమెరికా సైనిక విమానాలకు తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతినిచ్చి ఆ నేరంలో పాలుపంచుకున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా, యుద్ధానికి ముందు నుంచే కనిపించకుండా పోయిన మొజ్తబా ఖమేనీ.. తన తండ్రి పై జరిగిన దాడుల్లో గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి.

# శ్రీశైల నియోజకవర్గంలో టిడిపి పార్టీలోకి- బంగారాలు చేరికలు

**ఆత్మకూరు జులై 13 వార్త సాక్ష్యం**

తెలుగుదేశం పార్టీలో పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి కార్యకర్తకు, ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని ఇదివరకే ఆ పార్టీ పెద్దలు చెప్పిన మాటలు నాయకుల్లో కార్యకర్తల్లో నిలిచిపోయింది ఒకవైపు స్థానిక సంస్థ రాజకీయాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణాలలో మున్సిపల్ చైర్మన్లు, గ్రామ సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పదవుల కోసం రాజకీయ నాయకుల్లో పోటాపోటీగా కొనసాగుతోంది ఈ నేపథ్యంలోని నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో తాజా రాజకీయాల పరిణామాలు చోటు చేసుకున్నాయి వైసీపీ పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు రంగం సిద్ధం చేసుకున్నారు ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గం లో అతి త్వరలోనే ఆత్మకూరు పురపాలక సంఘంలో బంగారాలు, టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు రహస్య రాజకీయ మంతనాలు కొనసాగుతున్నాయి మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకే పార్టీ పదవులు దక్కుతాయని పెద్దలు ఎన్నో గొప్పలు చెప్పారు ప్రస్తుతం తాజా రాజకీయాలలో టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు వైసిపి పార్టీ నేతలు నువ్వా- నేనా అంటూ పోటా పోటీగా రాజకీయాలు కొనసాగుతున్నాయి ఏ పార్టీలో రాజకీయాలు చేసిన తిరిగి మళ్లీ సొంతగూటికి చేరుకునే విధంగా రాజకీయాలు కొనసాగించడం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నైజం అని చెప్పవచ్చు అభివృద్ధి, సంక్షేమం, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ నిరంతరం కూటమి ప్రభుత్వంలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున శ్రీశైలం నియోజకవర్గం లో రాజకీయాలలో పెను మార్పులు జరిగే అవకాశాలు రోజురోజుకు అధికమవుతున్నాయి అతి త్వరలోనే టిడిపి పార్టీలో చేరే... బంగారాలపైనే.. రాజకీయ చర్చలు కొనసాగడం ఆత్మకూరు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది

# పోలవరం పూర్తికి డెడ్‌లైన్ ఫిక్స్: 2027 మార్చికి జాతికి అంకితం చేస్తామన్న సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2019 నాటికి 72 శాతం పనులు తాము పూర్తి చేస్తే, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని ఆరోపించారు. ప్రాజెక్టుపై కక్ష సాధింపు, ఏజెన్సీలను మార్చడం, పీపీఏ సూచనలను పెడచెవిన పెట్టడం వంటి చర్యల వల్ల ప్రాజెక్టు భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ముఖ్యంగా, ఎగువ కాఫర్ డ్యామ్‌లో ఖాళీలు వదిలేయడం వల్ల వచ్చిన వరదలకు రూ.440 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని, దీనిని గుర్తించడంలో గత ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. దీని ఫలితంగా ఇప్పుడు దానికి సమాంతరంగా మరో డయాఫ్రమ్ వాల్‌ను రూ.990 కోట్ల అదనపు వ్యయంతో యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నప్పుడు కొన్ని రోజులు నిద్రపట్టలేదు. రాష్ట్ర జీవనాడికి ఏమైపోతుందోనని మథనపడ్డాను. కానీ దేవుడి ఆశీస్సులు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాజెక్టు మళ్లీ గాడిలో పడింది" అని చంద్రబాబు అన్నారు.

**పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ**

తాము అధికారంలోకి వచ్చాక పనులను వేగవంతం చేశామని, గత రెండేళ్లలో 15% పనులు పూర్తి చేసి మొత్తం పురోగతిని 89 శాతానికి చేర్చామని చంద్రబాబు వివరించారు. ఇప్పటివరకు రూ.7,100 కోట్లు ఖర్చు చేశామని, కేంద్రం నుంచి మరో రూ.3,835 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. స్పిల్‌వే, రేడియల్ గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు పూర్తయ్యాయని, 50 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా గేట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని, గ్యాప్-1 48 శాతం, గ్యాప్-2 30 శాతం చొప్పున పూర్తయ్యాయని తెలిపారు. భూసేకరణ 94,152 ఎకరాలు పూర్తయిందని, అక్టోబర్ 26 నాటికి 100 శాతం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**నిర్వాసితులకు అండగా ఉంటాం**

పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వారికి న్యాయం చేయడం తన నైతిక బాధ్యత అని పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు 17,500 నిర్వాసిత కుటుంబాలను తరలించామని, మార్చి 2027 నాటికి పునరావాస ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల కోసం 17,118 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, సొంతగా ఇల్లు కట్టుకునే వారికి లేదా ఇంటి స్థలం కొనుక్కునే వారికి అదనంగా రూ.2 లక్షలు అందిస్తున్నామని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్త సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి**

పోలవరంతో పాటు రాష్ట్రంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టులపైనా దృష్టి సారించామని చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వచ్చే ఏడాదికి విశాఖపట్నం తాగునీటి కష్టాలు తీరుస్తామని, ఆ తర్వాత వంశధారతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లాకు వరప్రదాయిని అయిన వెలుగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్ పనులను పూర్తి చేసి, సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 36 ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణ, ప్రారంభోత్సవ తేదీలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టులన్నిటినీ పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూడటమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనుల పురోగతిని ఇక పై ప్రతినెలా ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు.

## నంద్యాలలో దివ్యాంగులకు ఉచిత హీరో మోటార్ సైకిళ్ల పంపిణీ

**-దివ్యాంగుల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్**
**మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల జులై 13 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణంలో సోమవారం రాష్ట్ర మంత్రి క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగుల లబ్ధిదారులకు ఉచితంగా హీరో మోటార్ సైకిళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోం దన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ. 6,000 సామాజిక భద్రతా పెన్షన్, మంచానికే పరిమితమైన లబ్ధిదారులకు రూ. 15,000 పెన్షన్ అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగులు, బెడ్-రిడెన్ బాధితులకు ఈ స్థాయిలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. అలాగే, పెన్షన్లతో పాటు ఉచిత మోటార్ సైకిళ్లు, ఉపకరణాలు, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా దివ్యాంగులను అన్ని రంగాల్లో సాధికారత వైపు నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేవరపాటి రవికుమార్, మిద్దె ఉసేని, బాలస్వామి, ఖాజా శంకర్ , వేద సాయి, హారున్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాల చెరువు చెంచుగూడెం బడి పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలి



ఆత్మకూరు జులై 13 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గశీ ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామం బడిపిల్లలకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ఆత్మకూరు ప్రజా రవాణాశాఖ మేనేజర్ ను గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు జవహర్ నాయక్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్టాల చెరువు గ్రామం బడిపిల్లలు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 30 మంది కురుకుంద ఉన్నత పాఠశాలలో చదువుతున్నారని, ఆత్మకూరు పట్టణంలో కొంతమంది విద్యార్థులు చదువుతున్నారని, ఆటోలకు అధిక చార్జీలు ఇవ్వలేక బడిపిల్లలు సక్రమంగా బడికి రావటం లేదని,బాలకార్మికులుగా మారుతున్నారని, ఆత్మకూరు నుంచి కురుకుంద మీదుగా కొట్టాల చెరువు కు బడిపిల్లలకు అనుకూలమైన సమయం ఉదయం 8గంటలకు సాయంత్రం 4గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కొట్టాల చెరువు చెంచుగూడెం ప్రత్యేక గిరిజన పంచాయితీ కావడంతో గత కొన్ని సంవత్సరాల నుంచి కొట్టాల చెరువు చెంచుగూడెంకు బస్సు సౌకర్యం లేక చదువుకునే బడి పిల్లలతో పాటు, కాలేజీ విద్యార్థులు, వృద్దులు, వికలాంగులు,గర్భిణీ స్త్రీలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫ్యాప్టో ధర్నాను విజయ వంతం చేయండి

**-ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**
**-గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు జవహర్ నాయక్**

ఆత్మకూరు జులై 13 వార్త సాక్ష్యం



ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని,ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటానికి గిరిజన ఉపాధ్యాయ సంఘం సిద్ధం అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు జవహర్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంల మాట్లాడుతూ నేడు నంద్యాల జిల్లా కేంద్రాల్లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలు, ధర్నా లను విజయవంతం చేసే విధంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ ర్యాలీలో సగం మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ర్యాలీలు, ధర్నాలలో పాల్గొనాలి. సగం మంది పాఠశాలలకు, కార్యాలయాలకు పోవాలి.ప్రభుత్వ పెండింగ్ ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి 12 వ పి ఆర్ సి కమిటీ ని వెంటనే ప్రకటించాలి.30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి పెండింగ్ లో ఉన్న ఐదు డి .ఏ లను వెంటనే ఇవ్వాలి సీపీస్ విధానమును రద్దుచేసి పాత పెన్షన్ విధానమును అమలు చేయాలి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష లేకుండా రద్దు చేయాలి ఇతర పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కరించాలి ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రిఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన అన్నారు

## నెల్లూరు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన ఆత్మకూరు క్రీడాకారులు





**-ఆత్మకూరు పట్టణాన్ని క్రీడా పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం**
**-ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా**

ఆత్మకూరు జులై 13 వార్త సాక్ష్యం

ఈనెల 11 మరియు 12 వ తేదీ నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో యూత్ ఢ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్షిప్ 2026 రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘం కేవీకే స్టేడియం నుంచి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు సోమవారం ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి లో జరిగిన కబడ్డీ పోటీల్లో బాపట్ల మరియు కడప మరియు శ్రీకాకుళం జట్లపై ఆత్మకూరు స్టేడియం జట్టు విజయం సాధించిందని, ఫైనల్ మ్యాచ్ లో నెల్లూరు మరియు ఆత్మకూరు జట్ల మధ్య జరిగిన పోటీల్లో ఆత్మకూరు జట్టు పై నెల్లూరు జట్టు విజయం సాధించి విజేతగా నిలిచిందని ద్వితీయ స్థానంలో ఆత్మకూరు జట్టు నిలిచిందని తెలిపారు.వీరి విజయం పట్ల ఆనందంగా ఉందని సెప్టెంబర్ లో గోవా లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఇదే జట్టు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారంతో 8 రకాల క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగానూ శారీరకంగాను ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయి లో వెలువడే ప్రతి ఉద్యోగ నియామకాల్లో 3 శాతం రిజర్వేషన్ కోటలో ఉద్యోగాలు పొందుతారని తెలిపారు.ఆత్మకూరు స్టేడియం నుంచి కబడ్డీ టీమ్ కి కోచ్ గా వెళ్లి క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి వారు ద్వితీయ స్థానం రావడానికి కృషి చేసిన కబడ్డీ శిక్షకులు సతీష్ ను అభినందించారు. త్వరలో ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనుమతి తీసుకొని రానున్న రోజుల్లో ఆత్మకూరు పట్టణంలోనీ ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో జాతీయస్థాయి సౌత్ జోన్ ఆల్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాయబ్. సయ్యద్. అసదుల్లా, జూనియర్ లెక్చరర్ అబ్దుల్ జబ్బార్, రేణుకా ప్రసాద్,ఖో ఖో శిక్షకులు మహబూబ్, సయ్యద్,సాదిక్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో వైభవంగా స్వర్ణరథోత్సవం





శ్రీశైలం జులై 13 వార్త సాక్ష్యం


ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా సోమవారం వేకువ జామున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించారు. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం. 7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని ఊరేగించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు భక్తులను ఎంతగానో అలరింప చేశాయి. ఈ కార్యక్రమములో చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఏ.వి. రమణ, ఆలా అనిల్ కుమార్ ఆలయ విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి కె. వేంకటేశ్వరా రావు, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు



## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలోని ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ప్రారంభం







**-రాష్ట్ర మంత్రిఎన్ఎండి ఫరూక్.**

నంద్యాల జులై 13 వార్త సాక్ష్యం

నంద్యాల మున్సిపల్ హాల్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలోని ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షల మహా శిబిరంను రాష్ట్ర న్యాయశాఖ, మైనారటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో ఈ ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు రూ. 15,000 విలువైన క్యాన్సర్ పరీక్షలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని, ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ను జయిద్దాం అనే నినాదంతో, క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారన్నారు . 30 ఏళ్లు పైబడిన మహిళలు, చెడు అలవాట్లు ఉన్నవారు, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహన సదుపాయాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరమవుతుందని, నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, సెంట్రల్ ఫుడ్ కమిషన్ మెంబర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి , రాయలసీమ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు సీమ కృష్ణ , యం. వి.రమణారెడ్డి, వసుంధర దేవి, పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# ఎస్సీ వర్గీకరణ పేరుతో బిజెపి రాజకీయ కుట్ర





-వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం
-మోడీ సాబ్... ఎస్సీ వర్గీకరణ వల్ల కేవలం రెండు శాతం ప్రజలకే మేలు
-దళితులపై కుట్ర చేస్తే ఖబర్దార్...!
-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

నంద్యాల జులై 13 వార్త సాక్ష్యం

భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజకీయ కుట్ర చేస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని సూరత్ గ్రాండ్ హోటల్ లో మాల మహానాడు జిల్లా స్థాయి నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రత్నాకర్ మాటా డుతూ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, వర్గీకరణ కు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం,మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 కి బెనిఫిట్ జరుగుతోంది, ఇది కూడా అధికారిక లెక్క కాదు,ఈ వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ ? అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, మాల వర్గం పై కుట్ర చేస్తుంటే , ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రభుత్వాలు ప్రజాస్వా మ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తూ ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాస్ట్రాల్లో మన కులం తన ఉనికిని కోల్పోఇంది , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా ఈ కార్యక్రమంలో కొప్పెరా చిన చెన్నయ్య , దాసరి చిన్న లింగామయ్య, శ్రీరాముల చంద్రశేఖర్, గుణ్ణంపాడు శ్రీకాంత్,లక్క కేశవ, శ్రీరాములు సురేష్ గుద్దిటగిరి, కడారి గిరీష్ కుమార్, బేగార్ చిన అంజి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డీఎస్సీ--2003 ఉద్యోగులుఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు





-ఆర్థిక శాఖ జి.ఓ. ఎంఎస్. నెం.53, జారీ చేయడం పట్ల పీఆర్టీయూ హర్షం
-రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం
-పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల మధ్య సంబరాలు

ఆత్మకూరు జులై 13 వార్త సాక్ష్యం

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ (గౌడ్ సెంటర్)లో ఘనంగా పిఆర్టియు ఉపాధ్యాయ సంఘాలు తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో విజయోత్సవా సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తెలుగు తమ్ముళ్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ. డీఎస్సీ--2003 ఉపాధ్యాయులతో పాటు పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రి కి, ఈ నిర్ణయానికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో--57 అమలు నేపథ్యంలో డీఎస్సీ--2003తో పాటు సుమారు 11 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానం ఎన్ పి ఎస్ స్థానంలో పాత పెన్షన్ విధానం ఒపీ ఎస్ వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.అలాగే, డీఎస్సీ--2003 ఉద్యోగులకు పాత పెన్షన్ సాధనలో విశేష కృషి చేసిన పీఆర్టీయూ లెజెండ్ ఎమ్మెల్సీ డా. గాదె శ్రీనివాసులు నాయుడు కి, పీఆర్టీయూ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, ప్రాజెక్టు చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాషా, శివప్రసాద్ రెడ్డి, టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీ. నాగూర్ ఖాన్, కమతం శంకర్, శివారెడ్డి, చెల్లె హరినాథ్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు సయది ఇబ్రహీం, పీ. నూర్ మొహమ్మద్, కె. హుస్సేన్ సాహెబ్, దామరకుల రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు ప్రదీప్, ప్రధాన కార్యదర్శి జి. హనుమంతు,



కొత్తపల్లి మండల అధ్యక్షుడు సయ్యద్ కలీముల్లా, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మెనుద్దీన్, పాములపాడు మండల అధ్యక్షుడు ఏ. సాంబశివుడు, జిల్లా నాయకులు మహేశ్వర రావు,గౌస్, సమద్, రఫీక్, ఖాజా, శోభన్ బాబు, ఆంజనేయులు, పుష్పలత, రంజిత్, తరుణ్, కరీం బాషాతో పాటు పెద్ద సంఖ్యలో డీఎస్సీ--2003 ఉపాధ్యాయులు బాలాజీ రావు, నూరుల్ల, ఉద్యోగులు తెలుగు తమ్ముళు తదితరులు పాల్గొన్నారు

# సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

-లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఫాస్ట్ గవర్నర్ రేపల మదనమోహన్

కట్టంగూర్, జూలై 13:

సమాజ సేవే లక్ష్యంగా ప్రతి లయన్ సభ్యుడు పనిచేస్తూ సేవా కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తరించాలని లయన్స్ క్లబ్ జిల్లా పాస్ట్ గవర్నర్ లయన్ రేపాల మదన్ మోహన్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం కట్టంగూర్‌లోని ఎంఎస్ఆర్ సిటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడిగా గుడిపాటి శివప్రసాద్, కార్యదర్శిగా మంగదుడ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కల్లూరి వెంకటేశ్వర్లు, ఇతర కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన పదాధికారులను క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సభలో రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో





మరింత విస్తరించాలని సూచించారు. నూతన కమిటీ సేవాభావంతో పనిచేసి క్లబ్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కట్టంగూర్ క్లబ్ అనతి కాలంలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే ఎంతో గుర్తింపు పొందిదన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ మల్టిపుల్ ఛైర్ పర్సన్ లయన్ తీగల మోహనరావు, జిల్లా మొదటి వైస్ గవర్నర్ కోడే సతీష్, ఫస్ట్ గవర్నర్ డాక్టర్ యానాల మోహన్ రెడ్డి,రెండవ గవర్నర్ గూడపూరి వెంకటేశ్వరావు,, జోన్ చైర్మన్ డెంకల సత్యనారాయణ, డీసి మెంబర్ బుడిగె శ్రీనివాసులు,ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, చార్టర్ ప్రెసిడెంట్ చిక్కు శేఖర్, పొగుల రాములు, ఉపాధ్యక్షుడు బసవోజు వినోద్ కుమార్, ప్రోగ్రాం ఛైర్మెన్ కక్కిరేణి నవీన్, శ్రీపాద నందగోపాల్, ఐతగోని లక్ష్మీనారాయణ, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, గోశిక ఉమాపతి, శ్యామల హరీష్, పసునూరి సైదులు, ఆకుల సోమేశ్వర్, వెంకటేష్, లక్ష్మి, గుడిపాటి పద్మ, లత, స్వాతి, బండ మల్లారెడ్డి, చిత్రం నర్సింహా, ఐతగని సత్యనారాయణ, గుడిపాటి శ్రీనివాసులు, గుడిపాటి రామలింగయ్య, పున్న సుందర్, శ్యామల అశోక్, మన్నెం అంజయ్య, చిక్కు వాణి, రెడ్డిపల్లి వెంకటమ్మ, కల్లూరి సంధ్య, దండెపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలకు కనీస వేతనాలు ఇవ్వాలి

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు



కట్టంగూర్ జులై 13

వివో ఏలకు కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పేంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెర్ప్ సంస్థలో గత 25 ఏళ్లుగా గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వివోఏ లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం మహిళల కోసం చేపట్టే అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామాలలో మహిళా సాధికారత అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం వారికి 18 వేల రూపాయల కనీస వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని అట్టి ఈ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ నెట్ సౌకర్యం కల్పించాలని ఆదాయం లేని గ్రామ సంఘాలకు 20 లక్షల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పొడిచేటి సులోచన, సిఐటియు మండల కన్వీనర్ చెరుకు జానకి, వివోఏల సంఘం మండల కార్యదర్శి గద్దపాటి నగేష్, నూనె శోభారాణి, వసంత, సుజాత, శైలజ, రెహమాన్ బేగం, సాయి ఉన్నారు.

# సమస్యలు లేకుండా ఆర్టీసీ విలీన ప్రక్రియ జరగాలి

-ఆర్టీసీలో ఐక్య పోరాటాల వేదిక ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ను బలపరచండి
-గడ్డం లింగమూర్తి,తుమ్మ విష్ణువర్ధన్ పిలుపు
-ఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశం

ఖమ్మం జూలై 13 వార్త సాక్ష్యం :



తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ అన్ని సమస్యలు పరిష్కరించుకున్న తర్వాత ఏ విధమైన సమస్యలు లేకుండా జరగాలని, క్షేత్రస్థాయిలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను సేకరిస్తూ పరిష్కరించాలంటూ ఆర్టీసీ యాజమాన్యానికి, ప్రభుత్వా నికి నివేదికలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల ఐక్య పోరాటాల వేదిక ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ను బలపరచడం ద్వారా ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ లు పిలుపుని చ్చారు.సోమవారం ఖమ్మంలోని కొండబోలు వెంకయ్యచౌదరి మీటింగ్ హాల్ లో గడ్డం వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డిపో కమిటీ సహాయ కార్యదర్శి జి.బాబు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, ఉపాధ్యక్షుడు గుర్రం రామారావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రతినిధులు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.డిపో కార్యదర్శి రోశయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.ప్రతినిధులు అందరూ చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లింగమూర్తి ప్రసంగిస్తూ..తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని త్వరలోనే ఆర్టీసీలో ఎన్నికల ప్రకటన విలువడనుందని తెలిపారు. అందుకని గత కెసిఆర్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీలో సంఘాల పట్ల ఆంక్షలు విధించినప్పటినుండి అనేక కార్మిక కార్మిక సమస్యల పట్ల ఎస్.డబ్ల్యూ.ఎఫ్ గా స్పందిం చామని,కరపత్రాలు పంచటం, డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం,సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం, పెన్షన్ స్కీము,ఆర్టీసిలో విద్యుత్ బస్సుల పథకం,ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనంపై అధ్యయనం వంటి కార్యక్రమాలతో నిత్యం కార్మికులతోనే ఉన్నామన్నారు. అందువల్ల విలీన ప్రక్రియ సజావుగా జరగాలంటే, ఆర్టీసీ కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు కావాలంటే, సమరశీల పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ నుబలోపేతం చేయాలని, అందుకోసం ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కార్యకర్తలు నిరంతరం ప్రచారంలో ఉండాలని పేర్కొన్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ ప్రసంగిస్తూ...ఆర్టీసీలో జరిగిన అన్ని సమ్మె పోరాటాల్లో సిఐటియు ఆర్టీసీ కార్మికులకు అండగా నిలిచిందని, సిఐటియు అనుబంధంగా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కు సిఐటియు కమిటీ ఎల్లవేళలా సంపూర్ణ అండగా ఉంటుందని తెలిపారు.ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు ప్రసంగిస్తూ. ఖమ్మం రీజయన్లో స్థానిక గుర్తింపు సంఘంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సమస్యల పరిష్కారానికి గుర్తింపును ఆయుధంగా ఉపయోగించిందని తెలిపారు.ఎస్.డబ్ల్యూ.ఎఫ్ గుర్తింపు కాలంలో ఖమ్మం రీజియన్ లో కార్మికుల పని పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయన్నారు.గుర్తింపు సంఘంగా ఉంటూనే టిమ్స్,సింగల్ క్రూ,అద్దె బస్సులు అవుట్ పుర్సింగు కాంట్రాక్టీకరణ విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పోరాటాల నిర్వహించామన్నారు. అందుకోసం ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ను బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు అందరూ కంకణ భద్దులు కావాలని పిలుపుని చ్చారు. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు తదితరులు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్న, రీజియన్ సహాయ కారదర్శి వి.రమేష్ కోశాధికారి పగుళ్ళపల్లి నరసింహారావు,డిపో కమిటీ ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ (ఆర్కే నాయుడు),వి.ఎస్ మారుతి, సూతగాని రాములు,యాకూబ్ వెంకటేష్,రవి,మణి,శాంతకుమారి, జ్యోతి,మాధవి, వాణిశ్రీ, జ్యోతి, రాజనాల నాగమల్లేశ్వరరావు,కెవిఎస్ రావు,మిలట్రీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 5 కిలోల గంజాయి పట్టివేత



జులై 13 వార్త సాక్ష్యం

నిజామాబాద్ ఎక్సైజ్ బృందం సంబల్పూర్ టు నాందేడ్ వెళ్తున్న నాగవల్లి ఎక్స్ప్రెస్ రైల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న బీహార్ కు చెందిన అఖిల్ ఆలం, మహమ్మద్ చాంద్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5.1 కిలోల గంజాయి మరియు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకన్నారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరచారు. ఇట్టి తనిఖీలలో భాగంగా ప్రోహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ. గంగాధర్, మల్లేష్ ట్రైనీ ఏ ఈ ఎస్ గాయత్రి మరియు కానిస్టేబుల్స్ దేవేందర్, శైలేష్, గౌతమ్ పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు గుడ్ న్యూస్



జులై 13 వార్త సాక్ష్యం

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లను 120 నుండి 150కి పెరిగాయి. అదనంగా 30 సీట్లకు పెంచడం కోసం గత నెల 17 న నలుగురు ఆఫీసర్ల బృందం అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అసెస్మెంట్ అండ్ రేటింగ్ బోర్డ్ ప్రత్యక్ష తనిఖీలు జరిపారు.ప్రభుత్వ వైద్య కళాశాలలో మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిజామాబాద్ లో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీ ఆధారంగా, ఎన్ఎమ్సీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అసెస్మెంట్ అండ్ రేటింగ్ బోర్డ్ పూర్వపు 120 సీట్లకు అదనంగా మరో 30 సీట్లను కలుపుతూ (మొత్తం 150 సీట్లకు) అధికారిక అనుమతి పత్రాన్ని జారీ చేసిందనీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ,అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మోహన్ తెలిపారు.

## విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జులై 13 వార్త సాక్ష్యం

విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు.సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కొలాంగూడ (పి)గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణం,మౌలిక వసతుల కల్పనకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో 38 లక్షల 15 వేల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో పాఠశాల భవన నిర్మాణం,మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల శాసన సభ్యులు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ సదుపాయాలు కల్పించడంతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో అదనపు గదులు, భోజనశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతు ందని, 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇన్సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య

జులై 13 వార్త సాక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఓల్డ్ మంచిర్యాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర ఇన్సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ), ప్రాజెక్టు కోఆర్డినేటర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడుతూ శిక్షణలో బోధిస్తున్న అంశాలు, అభ్యాస బోధన విధానాలు,తరగతి గదిలో వాటి అమలు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం,



నైపుణ్యాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో చదవడం,రాయడం, గణిత నైపుణ్యాలతో పాటు విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ నిర్వహణ,హాజరు, శిక్షణా సామగ్రి,తరగతి నిర్వహణను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమాలు లక్ష్యోద్దేశ్యాలకు అనుగుణంగా



సమర్థవంతంగా నిర్వహించబడేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ అనంతరం బోధనా విధానాల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ)ప్రాజెక్టు కోఆర్డినేటర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జులై 13 వార్త సాక్ష్యం

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఈ నెల 24వ తేదీ లోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మండలంలోని సోమనపల్లిలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని



అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని,తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న కాంగ్రెస్,బీజేపీ

-ఖమ్మం బీఆర్ఎస్ నేతలు ధ్వజం
-ఢిల్లీ టు గల్లీ మూడు పార్టీల మ్యాచ ఫిక్సింగ్ రాజకీయం
-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
-సింగరేణి ఐదు మైన్లకు పర్యావరణ అనుమతులు తీసుకురావాలి
-రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

జులై 13 వార్త సాక్ష్యం

తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటి సింగరేణి సంస్థతో పాటు రాష్ట్ర జల వనరులను కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి తాకట్టు పెడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రాజ్యసభ సభ్యుడు,బీఆర్ఎస్ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ధ్వజమెత్తారు. సోమవారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణభవన్)లో నిర్వహించిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ...కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేపట్టిన "సింగరేణి భరోసా యాత్ర"ను వారు డ్రామాగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్లో పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా అక్కడి నాయకులు తమ ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడడం లేదని,కానీ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేర్కొనే కాళేశ్వరాన్ని నిరంతరం విమర్శిస్తున్నారని అన్నారు.నీటిని ఎత్తిపోసేందుకు గేట్లు మూయాల్సిన అవసరం లేదని తెలిసినా ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. గుజరాత్కు ఒక న్యాయం.. సింగరేణికి మరో న్యాయమా? గుజరాత్ మైనింగ్ కార్పొరేషన్కు నామినేషన్ పద్ధతిలో కోల్ బ్లాక్స్ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ కు చెందిన సింగరేణికి అదే విధంగా కోల్ బ్లాక్స్ ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు.బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఈ విషయంలో చొరవ చూపలేదని విమర్శించారు. లాభాల్లో ఉన్న సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిని రూ.3,200 కోట్ల లాభాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించిందని, ప్రస్తుతం నిధులను ఇతర అవసరాలకు మళ్లించి రూ.4,300 కోట్ల ఓవర్డ్రాఫ్ట్ పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు.40 లక్షల టన్నుల బొగ్గు మాయంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఐదు మైన్లకు ఈసీ క్లియరెన్స్ తీసుకురావాలి గోలేటి ఓపెన్ కాస్ట్,మదారం ఓపెన్ కాస్ట్,మందమర్రి కేకే ఓసీ,ఇల్లందు పూసపల్లి, మణుగూరు ఓపెన్ కాస్ట్ మైన్లు పర్యావరణ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయని,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంటనే ఈసీ క్లియరెన్స్ తీసుకురావాలని కోరారు.ఈ అంశంపై ఢిల్లీలో కలిసి పోరాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గని కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలి భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు పార్టీల మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బలహీన పరచాలనే లక్ష్యంతో బీజేపీ,కాంగ్రెస్,ఎంఐఎం పార్టీలు లోపాయికారీగా చేతులు కలిపాయని ఆరోపిం చారు. బయటకు ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తున్నట్లు కనిపించినా, లోపల మాత్రం బీఆర్ఎస్ను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు.రైతుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం జూలై మధ్యకు చేరుకున్నా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని,నాట్లు కూడా ఆశించిన స్థాయిలో సాగలేదని,రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతుల తరపున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. బొగ్గు గనుల చట్టంపై విమర్శలు 2015లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బొగ్గు గనుల చట్టం ద్వారా దేశ సహజ వనరులను అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామిక వేత్తలకు అప్పగిస్తు న్నారని ఆరోపించారు.ఆనాడు హైదం—బాద్ లో కోల్ బ్లాకుల వేలం సందర్భంగా భట్టి విక్రమార్క, కిషన్ రెడ్డి వ్యవహరించిన తీరును విమర్శిం చారు. కారుణ్య నియామకాలపై కాంగ్రెస్ వేధింపులు కేసీఆర్ ప్రభుత్వం హయాంలో 16,500 మంది కార్మిక కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణలు,



మెడికల్ బోర్డుల పేరుతో వాటిని అడ్డుకుంటోందని ఆరోపించారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కార్మికులకు కూడా మెడికల్ అన్ఫిట్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని విమర్శించారు. హైవే పనుల్లో అవినీతి ఆరోపణలు సూర్యాపేట-ఖమ్మం, కోదాడ-ఖమ్మం తదితర జాతీయ రహదారి పనులను అదానీ,మెగా కృష్ణారెడ్డి సంస్థలకు కట్టబెట్టి వేల కోట్ల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు క్రెడిట్ కేసీఆర్కే ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు పనుల్లో 90 శాతం పనులు కేసీఆర్ ప్రభుత్వమే పూర్తి చేసిందని,ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకపోయినా పంపులను ఆన్ చేసి ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.తెలంగాణ హక్కుల పరిరక్షణ,సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ లోపల,బయట వెనక్కి తగ్గబోదని,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటం కొనసాగిస్తామని నేతలు స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బొమ్మెర్ల వరప్రసాద్,ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, లక్కినేని సురేందర్, భూక్యా దళ్సింగ్ నాయక్, తాజుద్దీన్, గుండ్లపల్లి శేషగిరిరావు,లింగనబోయిన సతీష్, యలమద్ది రవి, మహమ్మద్ రఫీ,బలుసు మురళీకృష్ణ, నెమలికొండ వంశీ,ఈదుల రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# షాబాద్ హంతకుడు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియోలో సంచలన విషయాలు

-ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి

జూలై 13 వార్త సాక్ష్యం

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరు హత్యలకు ముందు రోజు హంతకుడు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడని ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. అతని మృతదేహం వద్ద లభించిన రాజ్‌కుమార్ సెల్‌ఫోన్‌లో సెల్ఫీ వీడియోను గుర్తించినట్లు పేర్కొన్నారు.వీడియో రికార్డు వివరాల ఆధారంగా హత్యకాండకు ముందురోజు (జులై 10న) వీడియో రికార్డు చేసినట్లు గుర్తించామని చెప్పారు. రాజ్‌కుమార్ మొబైల్ ఫోన్‌లో సెల్ఫీ వీడియోలో పలు కీలక అంశాలు ఉన్నాయని తెలిపారు.బాలికను నమ్ముకుని అన్నివిధాలా మోసపోయానని వీడియోలో అతడు తెలిపారని అన్నారు.ఈ కేసుకు సంబంధించిన విషయాలను సీపీ తరుణ్ జోషీ మీడియాకు వెల్లడించారు. తాను అప్పులపాలయ్యానని ఈ వీడియోలో చెప్పుకొచ్చినట్లు సమాచారం ఉందని అన్నారు. జీవితం మీద విరక్తి చెందినట్లు నిందితుడు వెల్లడించారని తెలిపారు.తన సంపాదనలో సగం వాళ్లకే పెట్టానని..తన దగ్గర డబ్బు వసూలు చేసి నష్టపరిచారని అతను ఆ వీడియోలో తెలిపాడని అన్నారు.తన పిల్లలకు భూమి లేకుండా చేసుకు న్నానని, ఆ అమ్మాయిని నమ్మి అప్పుల పాలయ్యానని తెలిపారు.చివరకు కేసు పెట్టి జైలుకు పంపాలని చూస్తున్నారని వీడియోలో రాజ్‌కుమార్ రికార్డ్ చేశారని సీపీ తరుణ్ జోషీ వెల్లడించారు. బాలికతో పాటు ఐదుగురిని హంతకుడు రాజ్‌కుమార్ హత్య చేశాడని సీపీ తరుణ్ జోషీ తెలిపారు.11 నుంచి 12 గంటల మధ్యలో ఆరు హత్యలు జరిగాయని చెప్పుకొచ్చారు. రాజ్‌కుమార్ కారును అద్దెకు తీసుకున్నాడని తెలిపారు.ఈ ఘటన జరిగిన రోజు పదిన్నర గంటలకు ఊర్లోకి అతను వచ్చాడని,అమ్మాయిని తీసుకుని దేవరకొండకు వచ్చాడని చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు అలవాటు ఉండటంతో నిందితుడు 16 సిమ్ కార్డులు వాడాడని అన్నారు. నిందితుడికి రూ.2 కోట్లకుపైగా అప్పు ఉందని వెల్లడించారు. దానివల్ల మానసిక పరిస్థితి స్థిమితంగా లేదని చెప్పారు.కాలేజీ నుంచి వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు ఆ బాలికను వేధించాడని అన్నారు. అతనిపై పోక్సో కేసు ఉందని, తాజాగా ముందస్తు బెయిల్ వచ్చిందని వెల్లడించారు.రూ.2 వేలకు కారు అద్దెకు తీసుకుని ఆరుగురి హత్యలకు వినియోగించాడని చెప్పుకొచ్చారు. షాబాద్‌లో బాలిక నాన్నమ్మను చంపి అక్కడ నుంచి ఆమెను తీసుకుని దైవాలగూడ వెళ్లాడని సీపీ తరుణ్ జోషీ తెలిపారు. అక్కడ బాలిక,తన భార్యను,పిల్లలను నిందితుడు చంపేశాడని వెల్లడించారు.11:37లకు తన తండ్రికి ఫోన్ చేసి ఆరుగురిని చంపేశానని,తాను ఆత్మహత్య చేసుకుంటానని రాజ్‌కుమార్ చెప్పాడని తెలిపారు. ఒంటిగంటకు హంతకుడి తండ్రి పోలీసులకు




సమాచారం ఇచ్చారని చెప్పారు.ఈ ఘటన తర్వాత బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.ఆ తర్వాత నిందితుడిని పట్టుకునేందుకు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని వెల్లడించారు. జీపీఎస్ ఆధారంగా రాజ్‌కుమార్‌ని పట్టుకునేందుకు యత్నించామని చెప్పారు. క్లూస్ టీం సభ్యులు మృతదేహం లభించిన ప్రాంతాన్ని పరిశీలించారని అన్నారు.ఎన్నిగంటలకు రాజ్‌కుమార్ చనిపోయాడనేది క్లారిటీ లేదని తెలిపారు.క్లూస్ టీమ్ అధికారులు అతని మృతదేహం లభించిన ప్రాంతాన్ని పరిశీలించారని అన్నారు. పెంజర్లలో రాజ్‌కుమార్ మేనమామ ఉన్నారని తెలిపారు.నిందితుడికి సంబంధించిన నలుగు ఫ్యామిలీలు ఈ గ్రామంలోనే ఉంటున్నాయని సీపీ తరుణ్ జోషీ పేర్కొన్నారు.

# తెలంగాణ జనసేన కీలక నేత బేతి మహేందర్ రెడ్డి సస్పెన్షన్

-బండి సంజయ్‌పై నిరాధార ఆరోపణల నేపథ్యంలో చర్యలు

-జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్



జూలై 13 వార్త సాక్ష్యం

తెలంగాణ జనసేన పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై నిరాధార ఆరోపణలు చేసిన నేపథ్యంలో పార్టీకి చెందిన కీలక నేత బేతి మహేందర్ రెడ్డిపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది.ఈ విషయాన్ని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్ గౌడ్ సోమవారం వెల్లడించారు.పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన నేపథ్యంలో బేతి మహేందర్ రెడ్డిని తాత్కాలికంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంచినట్లు తెలిపారు.మహేందర్ రెడ్డిపై వచ్చిన ఆరోపణల నిజానిజాలు పూర్తిస్థాయిలో తేలిన అనంతరం పార్టీ పరంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని జనసేన నాయకత్వం ఈ సందర్భంగా పేర్కొంది.

# రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా ప్రహాసనంగా సాగుతోంది

జూలై 13 వార్త సాక్ష్యం

తెలంగాణ:2002 ఓటరు జాబితాతోనే కొత్త చిక్కులు వచ్చాయని ఓటర్లు గగ్గోలు పెడుతున్నారు.నాటి ఓటరు లిస్టు ప్రకారం మ్యాపింగ్ చేయాల్సి ఉండగా.. చాలా మందికి ఓటు హక్కు లేదని తెలుస్తోంది. వివరాలు చూపించకపోవడంతో ఓటర్లు గందరగోళానికి గురవుతున్నారు.నాటి మ్యాపింగ్ ప్రకారం తమ పేరెంట్స్‌కు ఓటు హక్కు ఎక్కడ ఉంది? పోలింగ్ బూత్ ఎక్కడ? ఏ వార్డు? అనేది తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు బూత్ లెవల్‌ఆఫీసర్స్ (బీఎల్‌ఓల) నిర్లక్ష్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆలస్యమవుతోంది.ఇంకా అనేక మంది ఓటర్లుకు ఎన్యూమరేషన్ ఫారాలే అందలేదు.ఎన్నికల సంఘం మాత్రం లెక్కల్లో 99 శాతం ఫారాలు పంపిణీ చేసినట్టుగా చెబుతోంది.ఓటరుగా తమ పేరు జాబితాలో ఉండాలనే ఉద్దేశంతో ప్రజలు తమ బీఎల్ఓ పేరు, అడ్రసు,ఫోన్ నెంబర్,ఆయన ఉండే ఇల్లు వంటి వివరాలు తెలుసుకొని మరీ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటున్నారు. పారదర్శకంగా ఫారాల పంపిణీ జరగకపోవడంతో ఓటర్లు ఎన్నికల సంఘం, ఉన్నతాధికారుల పనితీరుపై తీవ్రస్థాయి లో విరుచుకపడుతున్నారు. 2002 ఓటరు జాబితాతో అసలు సమస్య చాలా మందికి 2002లో తమ ఓటు ఎక్కడుందనేది తెలీదు.ఏ పోలింగ్ బూతులో ఉందో కనుక్కోవడం గగనంగా మారింది.సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారి కష్టాలు అంతా ఇంతా కాదు. అప్పుడు వారున్న నియోజకవర్గం,పోలింగ్ బూత్ ఎక్కడో ఉందో తెలియక, గుర్తుచేసుకోలేక నానాఅవస్థలు పడుతున్నారు.కిరాయి ఇళ్లల్లో ఉండేవారు మారుతూనే ఉంటారు. అలాంటి వారికి నాటి ఓటరుజాబితా మ్యాపింగ్ ఇప్పుడు ఎలా తెలుస్తుంది. నాడు ఓటు వేసామో లేదో కూడా కొందరికి గుర్తులేదని చెబుతున్నారు.ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకునే వారు ఒకే దగ్గర ఉండకపోవడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని తెలిసింది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లు 2002 ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది.ఇది 'సర్' ప్రాథమిక నిబంధన.అయితే,ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న ఓటర్లే తమ పేర్లు చూపించడం లేదని, ఎన్యూమరేషన్ ఫారాలు రాలేదని,వచ్చినా ఎలా ఫారమ్ ఫిల్ చేయాలో తెలీక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 24 డెడ్‌లైన్ ఈ నెల 24తో ఎన్యూమరేషన్ గడువు ముగియనుంది.కానీ,ఇంకా ఫారాలే అందకపోవడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు మాత్రం అంతా సాఫీగా నడుస్తోందని చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు ఓటర్లు బీఎల్‌ఓల మీద మండిపడుతుండగా మరోవైపు బీఎల్‌ఓలు ఓటర్లను హెచ్చరిస్తున్నట్టుగా తెలిసింది. ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేసి ఇస్తేనే ఓటు హక్కు ఉంటుందని,లేదంటే భారత పౌరులు కాకుండా పోతారంటూ హెచ్చరిస్తున్నట్టు తెలిసింది. కొందరు ఓటర్లు 2002 ఓటరు జాబితాలో తమ పేర్లు దొరక్క ఇబ్బందులు పడుతూ ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపి ఇవ్వడం లేదని సమాచారం.ఇదే విషయాన్ని బీఎల్‌ఓల దృష్టికి తీసుకెళ్తే.. ఫారమ్ ఇవ్వని వారికి ఓటు హక్కు రద్దు అవుతుందని, భారతీయులుగా



ఇకపై గుర్తించబోరని హెచ్చరిస్తున్నట్టుగా తెలుస్తోంది. మ్యాపింగ్ లేకపోయినా ఫారమ్స్ నింపొచ్చు 2002 ఓటరు జాబితా ప్రకారం ఎన్నికల అధికారులు మ్యాపింగ్ చేస్తే తమ ఓటు హక్కుపై భరోసా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అయితే, మ్యాపింగ్ లేకపోయినా ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇవ్వవచ్చని అధికారులు సూచిస్తున్నారు. మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను మరో జాబితాగా రూపొందించి ప్రచురిస్తామని పేర్కొంటున్నారు. కానీ, వీరు భారతీయులనే విషయాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏదైనా ఒకదానిని సమర్పించాల్సి ఉంటుంది.ఆ పత్రాలు సరియైనవో కావో ఎన్నికల సంఘం అధికారులు విచారణ చేసి అప్పుడు వారి ఓటు హక్కును పునరుద్ధరిస్తారు. సరియైన డాక్యుమెంట్స్ సమర్పిచకుంటే ఓటును తొలగించే అవకాశం ఉంటుంది.కాగా,మ్యాపింగ్ చేసుకోవడమే ఉత్తమమని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# ఎస్ఐఆర్ ఫారముల ఆన్ లైన్ వెంట వెంటనే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



జూలై 13 వార్త సాక్ష్యం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,సోమవారం సాయంత్రం నిర్మల్ పట్టణంలోని ఏఎన్ రెడ్డి కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. గడువులోగా ఎస్ఐఆర్ ఫారముల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ఫారంలను పూరించుటలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఎస్ఐఆర్ ఫారముల డిజిటలీకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎస్ఐఆర్ విషయంలో సహాయం చేయాలన్నారు. సూపర్వైజర్లు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ దేవీదాస్,తహసిల్దార్ రాజు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించినప్పుడు లేని కట్నం..పెళ్లికి అడ్డుగోడ అయిందా

-నేవీ ఉద్యోగి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం

జూలై 13 వార్త సాక్ష్యం



బస్సు ప్రయాణంలో పరిచయం.. జిమ్నాస్టిక్ ట్రైనర్‌తో ప్రేమాయణం.ఆమె నిన్నటి వరకు అతని గుండెల్లో కొలువైన ప్రేయసి.. కానీ,నేడు అతని ఇంటి ముందే న్యాయం కోసం పోరాడుతున్న బాధితురాలు." ప్రేమించేటప్పుడు రాని కట్నం ప్రస్తావన..పెళ్లి మాట వచ్చేసరికి డెబ్బై లక్షల అడ్డుగోడగా మారిందా?" అంటూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో స్థానికంగా రేగిన ఓ ప్రేమ వివాదం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.?బాధితురాలి కథనం ప్రకారం..అన్నారం పెద్దతండాకు చెందిన భూక్యా అంజలి అనే యువతి గతంలో హైదరాబాద్‌లో జిమ్నాస్టిక్ ట్రైనర్‌గా పనిచేసేది.అదే సమయంలో ముస్మి గ్రామానికి చెందిన,ప్రస్తుతం భారత నౌకాదళం (నేవీ)లో గార్డుగా విధులు నిర్వహిస్తున్న ఓ యువకుడితో బస్సు ప్రయాణంలో పరిచయం ఏర్పడింది.ఆ పరిచయం కాస్తా కాదనలేని ప్రేమగా మారింది.గత రెండేళ్లుగా ఇద్దరూ పీకల్లోతు ప్రేమలో మునిగితేలారు.ఒకరినొకరు విడిచి ఉండలేనంతగా సన్నిహితంగా మెలిగారు.70 లక్షల కట్నం తెస్తేనే పెళ్లి.. లేదంటే నో..! కట్ కట్ చేస్తే..అసలు కథ పెళ్లి ప్రస్తావన దగ్గరకు వచ్చేసరికి అడ్డం తిరిగింది.యువతి పెళ్లి చేసుకుందాం అనగానే సదరు నేవీ ఉద్యోగి వైఖరిలో ఒక్కసారిగా మార్పు వచ్చింది.ప్రస్తుతం ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.ప్రేమ పేరుతో దగ్గరై, ఉద్యోగం రాగానే కట్నం కోసం మొహం చాటేసే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొందరు యువతికి మద్దతు తెలుపుతుండగా..ఈ ఆరోపణలపై సదరు యువకుడి వైపు నుంచి సమాధానం రావాల్సి ఉంది.అతని స్పందన వస్తేనే కానీ,ఈ వివాదంలో అసలు నిజానిజాలు ఏంటనేది పూర్తిస్థాయిలో వెలుగులోకి వచ్చే అవకాశం లేదు

# సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్

-దాతల సహకారంతో ఏర్పాటు

-ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

జూలై 13 వార్త సాక్ష్యం

వరంగల్ నగరంలోని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దేశ్‌పాండే ఫౌండేషన్, దాతల సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, దాతలు ఎన్.సి.మూర్తి, జీవన్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జి.పోశయ్య,మాజీ ప్రిన్సిపాల్ ఎ.ధర్మారెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందు మంత్రి కొండా సురేఖకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికింది.అనంతరం చంద్రకాంతయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించగా,అతిథులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య,ఆధునిక సౌకర్యాలు, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.యువత నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం దేశ్‌పాండే ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ ప్లస్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి పరిశీలించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు అందించారు.తదుపరి జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ జి.పోశయ్య,మాజీ ప్రిన్సిపాల్ ఎ. ధర్మారెడ్డి,దాత ఎన్.సి.మూర్తి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, మంత్రి కొండా సురేఖ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.దాత ఎన్.సి.మూర్తి మాట్లాడుతూ,ఈ కళాశాలలో చదివి విదేశాల్లో స్థిరపడిన తమలాంటి పూర్వ విద్యార్థులు తమ స్వస్థల అభివృద్ధికి చేయూతనివ్వడం ఎంతో ఆనందంగా




ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దాత జీవన్ మూర్తి మాట్లాడుతూ,సమాజానికి తిరిగి సేవ చేయగలగడం గొప్ప అవకాశమన్నారు.యువత నిరుద్యోగంతో బాధపడకుండా, కంప్యూటర్ నైపుణ్యాలు సాధించి ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలనే ఉద్దేశంతో దేశ్‌పాండే ఫౌండేషన్ ద్వారా ఈ స్కిల్ ప్లస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చివరగా అతిథులు, దాతలను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానిం చింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


# బిజినెస్



## రుతుపవనాలు ముఖం చాటేశాయా? తెలుగు రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటుతున్న ఎండలు..

చైనాలోని బావి తుఫాన్ ప్రభావంతో భారత రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లడంతో భారత్‌కు తేమగాలుల రాక తగ్గి, బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు తగ్గి ఎండల తీవ్రత పెరిగింది. ఏపీలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదవగా, పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయిజులై 13: చైనాలోని బావి తుఫాన్ ప్రభావం.. భారత రుతుపవనాలపై తీవ్ర ప్రభావంగా పడనుంది. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లినట్లు వాతావరణ నిపుణుల అంచనా వేస్తున్నారు. భారత్ వైపు తేమగాలుల రాక తగ్గడంతో.. బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతుంది. ఈ నెల 16 లేదా 17న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో ఏపీలో పలు జిల్లాలలో ఎండలు మళ్లీ మండుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాతావరణం రెండో వేసవిని తలపిస్తున్నాయి. నిన్న తిరుపతిలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కోస్తా జిల్లాల్లో ఎండలతోపాటు వడగాడ్పులు తారెత్తిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదైందితెలంగణలోనూ ఇదే పరిస్థితి..

## గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలతో ఒక్కసారిగా పెరిగిన క్రూడాయిల్ ధరలు



అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న నిప్పు గల్ఫ్ ప్రాంతమంతా విస్తరిస్తోంది. ఇరాన్ తన సైనిక చర్యలను ఖతార్, యూఏఈ వంటి దేశాలకు కూడా విస్తరించడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీని తక్షణ ప్రభావం చమురు మార్కెట్‌పై పడింది. సోమవారం ట్రేడింగ్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా 3 శాతానికి పైగా పెరిగాయి. హార్మూజ్ జలసంధి గుండా ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందనే భయాలు మళ్లీ బలపడటమే ఇందుకు ప్రధాన కారణం.

అంతర్జాతీయ మార్కెట్లో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 3.24 శాతం (2.46 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 78.47 డాలర్లకు చేరింది. అదేవిధంగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ కూడా 3.30 శాతం (2.36 డాలర్లు) లాభపడి బ్యారెల్‌కు 73.77 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

**హార్మూజ్ జలసంధిలో స్తంభించిన రవాణా**

ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు, ముఖ్యంగా ముడిచమురు, ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) ఎగుమతులకు హార్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది. అనుమతి లేని నౌకపై దాడి చేశామని, ఈ జలమార్గాన్ని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు, వాణిజ్య నౌకల రాకపోకల కోసం జలసంధి తెరిచే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, షిప్-ట్రాకింగ్ డేటా సంస్థ 'కెప్లర్' నివేదిక ప్రకారం, ఆదివారం కేవలం ఆరు నౌకలు మాత్రమే ఈ మార్గంలో ప్రయాణించాయి. ఇది గత ఐదు వారాల్లో అత్యంత కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం.

**ప్రశ్నార్థకంగా శాంతి ఒప్పందం**

ఈ కొత్త ఘర్షణలతో గత నెల వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 60 రోజుల పాటు శాంతి చర్చలు జరిపి, హార్మూజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం జరిగింది. కానీ తాజా పరిణామాలతో ఆ ప్రయత్నాలకు గండిపడినట్లయింది.

ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం జూన్‌లో ప్రపంచ చమురు సరఫరా కొంత పెరిగినప్పటికీ, యుద్ధానికి ముందున్న సాధారణ స్థాయి కంటే రోజుకు 9.4 మిలియన్ బ్యారెళ్లు తక్కువగానే ఉంది. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంక్షోభం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదని, ఇంధన సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడొచ్చని మార్కెట్ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రెనో ట్రైబర్‌పై రూ.60,000 వరకు డిస్కౌంట్



రెనో ఇండియా తన ట్రైబర్ ఎంపీవీపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. పరిమిత కాలానికి అందుబాటులో ఉండే ఈ ఆఫర్లలో భాగంగా, జులై నెలలో గరిష్ఠంగా రూ.60 వేల వరకు ప్రయోజనాలు పొందే అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రం, వేరియంట్, మోడల్ ఇయర్, వినియోగదారుడి అర్హతను బట్టి డిస్కౌంట్ మొత్తం మారుతుందని కంపెనీ తెలిపింది. రెనో అధికారిక వివరాల ప్రకారం.. కేరళలో ట్రైబర్‌పై రూ.60 వేల వరకు, గుజరాత్‌లో రూ.45 వేల వరకు ప్రయోజనాలు లభిస్తాయి. ఇతర చాలా రాష్ట్రాల్లో గరిష్ఠంగా రూ.30 వేల వరకు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్యాకేజీలో క్యాష్ డిస్కౌంట్‌తో పాటు ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపేజ్ బెనిఫిట్, లాయల్టీ, రిఫరల్, కార్పొరేట్ డిస్కౌంట్లు కూడా ఉండొచ్చు. రెనో ట్రైబర్ ధర ఎక్స్‌షోరూమ్‌లో రూ.5.81 లక్షల నుంచి రూ.8.48 లక్షల వరకు ఉంది. ఏడు సీట్ల సదుపాయం ఉండి, అత్యంత అందుబాటు ధరల్లో వస్తున్న బాగా చవక ఎంపీవీల్లో ఇదొకటి. ఇందులో 1.0 లీటర్, మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ ఉండగా, 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్ ఆప్షన్స్ లభిస్తాయి. మాన్యువల్ వేరియంట్‌కు లీటర్‌కు 20 కిలోమీటర్ల వరకు, ఏఎంటీ వేరియంట్‌కు 17 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఉందని కంపెనీ పేర్కొంది. వేరియంట్‌ను బట్టి ట్రైబర్‌లో 8 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, రియర్ ఏసీ వెంట్స్, పుష్ బటన్ స్టార్ట్, కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్లు ఉన్నాయి. భద్రత పరంగా ఆరు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ స్టార్ట్ అసిస్ట్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, రివర్స్ కెమెరా వంటి ఫీచర్లను కూడా అందిస్తోంది.

## లార్డ్స్‌లో అద్భుత విజయం-చరిత్ర సృష్టించిన భారత మహిళా జట్టు




ఇంటర్నెట్ డెస్క్:

భారత మహిళలు అద్భుతం చేశారు. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఆడిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఘన విజయం సాధించారు. ఆతిథ్య ఇంగ్లండ్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించారు. 'హోం ఆఫ్ క్రికెట్'గా పిలిచే లార్డ్స్‌లో భారత మహిళా జట్టు.. ఇంగ్లండ్‌పై పూర్తి ఆధిపత్యం చూపించింది. ఏకంగా 270 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌పై టీమిండియా చరిత్రాత్మక విజయం సాధించింది. 457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే ఆలౌటైంది. అమీ జోన్స్ (54), సోఫీ ఎకిల్‌స్టోన్ (50) హాఫ్ సెంచరీలు చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4 వికెట్లు పడగొట్టింది. సయాలి, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు తీశారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభమే దక్కింది. స్మృతి మంధాన(83), హర్మన్ ప్రీత్ కౌర్(58), దీప్తి శర్మ(57) హాఫ్ సెంచరీలు చేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 285 పరుగుల స్కోర్ చేయగలిగింది. లార్డ్స్ మైదానంలో హాఫ్ సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా స్మృతి చరిత్ర సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో సోఫీ ఎకిల్‌స్టన్ 3, లారెన్ ఫిలర్, ఇస్సీ వాంగ్, మ్యాడీ తలో 2 వికెట్లు, లారెన్ బెల్ ఒక వికెట్ పడగొట్టారు. ఛేదనకు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే కుప్పకూలింది. అమీ జోన్స్(52) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ రాణించలేదు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకుంది. సయాలీ , స్నేహ్ రాణా తలో 2 వికెట్లు, దీప్తి శర్మ ఒక వికెట్ పడగొట్టారు. భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 341 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. యాస్తికా భాటియా(113) సెంచరీతో చెలరేగింది. లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ 5, లారెన్ బెల్ 2 వికెట్లు పడగొట్టారు. 457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే కుప్పకూలింది. లార్డ్స్‌లో తొలి సెంచరీ చేసిన యాస్తికా, 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్న క్రాంతి గౌడ్.. 'ఆనర్స్ బోర్డు'లో తమ పేర్లను లిఖించుకున్నారు. అయితే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును క్రాంతి గౌడ్ దక్కించుకుంది.

## సీఎస్కే తదుపరి హెడ్ కోచ్‌గా హేమంగ్ బదాని?




ఇంటర్నెట్ డెస్క్:

చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో పలు కీలక మార్పులకు ఫ్రాంచైజీ సిద్ధమవుతోంది. సీఎస్కే తదుపరి హెడ్ కోచ్ కోసం ఫ్రాంచైజీ అన్వేషణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్, ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న హేమంగ్ బదానిని ప్రధాన కోచ్‌గా నియమించుకునేందుకు సీఎస్కే ఫ్రాంచైజీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే 18 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి వీడ్కోలు పలుకుతూ.. ఇప్పటి వరకు కోచ్‌గా ఉన్న స్టీఫెన్ ఫ్లెమింగ్ ఫ్రాంచైజీని వీడిన సంగతి తెలిసిందే.సీఎస్కే కీలక యాజమాన్య సభ్యులు ప్రస్తుతం అమెరికాలోని డల్లాస్‌లో ఉండి గత సీజన్ల ప్రదర్శనపై సమీక్ష చేస్తున్నారని, భవిష్యత్ ప్రణాళికలపై చర్చిస్తున్నారని సమాచారం. ఫ్లెమింగ్ స్థానంలో కొత్త హెడ్ కోచ్‌ను నియమించడంతో పాటు మొత్తం కోచింగ్ సిబ్బందిని మార్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 40 వన్డేలు, నాలుగు టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హేమంగ్ బదాని ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ బృందంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సీఎస్కే కొత్త ప్రణాళికలకు అతడు సరైన ఎంపిక కావచ్చని ఫ్రాంచైజీ వర్గాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌లో ప్లేయర్‌గా సీఎస్కేలో చేరిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేప ట్టాడు. అప్పటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనితో కలిసి చెన్నై జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించాడు. ఫ్లెమింగ్ మార్గదర్శకత్వంలో సీఎస్కే ఐదు ఐపీఎల్ టైటిళ్లు, రెండు ఛాంపియన్స్ లీగ్ టీ20 ట్రోఫీలు గెలుచు కుంది. రికార్డు స్థాయిలో 12 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరిన జట్టు.. 10 ఐపీఎల్ ఫైనల్స్‌లో భాగమైంది. అయితే గత మూడు సీజన్లుగా సీఎస్కే ప్లే ఆఫ్స్‌కు కూడా అర్హత సాధించలేకపోవడంతో జట్టు వ్యూహాలపై విమర్శలు వెల్లువెత్తాయి. వయసు మీద పడిన ఆటగాళ్లపై అధికంగా ఆధారపడటం, ధోని చుట్టూ జట్టు ప్రణాళికలు తిరగడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సీజన్‌లో ధోని గాయం చుట్టూ నెలకొన్న అనిశ్చితి కూడా జట్టుపై ప్రభావం చూపిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఫ్లెమింగ్ వారసుడిగా కొత్త ఆలోచనలు, వ్యూహాలతో ముందుకు వెళ్లే కోచ్ కోసం సీఎస్కే చూస్తోంది.

# స్పోర్ట్స్

## ఫిజిక్స్ ఒలింపియాడ్ 2026: భారత్‌కు ఐదు స్వర్ణాలు




ఇంటర్నెట్ డెస్క్:

అంతర్జాతీయ వేదికపై భారత విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. కొలంబియా వేదికగా జరిగిన 56వ అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత్ ఐదు స్వర్ణాలు కైవసం చేసుకుంది. దీంతో భారత్ సంయుక్తంగా ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని దక్కించుకుని చరిత్ర సృష్టించింది. జులై 4 నుంచి 12 వరకు జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో 87 దేశాల నుంచి 381 విద్యార్థులు పాల్గొన్నారు. భారత్ తరఫున పాల్గొన్న ఐదుగురు విద్యార్థులు.. ఐదు స్వర్ణాలు గెలుచుకోవడం దేశానికి అరుదైన ఘనతగా నిలిచింది. పుణెకు చెందిన జైన్, ఇండోర్‌కు చెందిన రిద్దేశ్ అనంత్, ఢిల్లీకి చెందిన రిషిత్ గార్గ్, ముంబైకి చెందిన శ్రేష్ఠ్ సుర్యా, అహ్మదాబాద్‌కు చెందిన జోషి స్వర్ణాలు గెలుచుకున్నారు. ఈ పోటీల్లో భారత జట్టుకు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) పరిధిలోని హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్ఈ) శిక్షణ, మార్గదర్శకత్వం అందించింది. అణుశక్తి శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఈ సంస్థ జాతీయ సైన్స్ ఒలింపియాడ్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి అంతర్జా తీయ స్థాయికి తీర్చిదిద్దుతోంది. ఈ విజయంతో భారత విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభ మరోసారి ప్రపంచానికి చాటినట్లు అయిందని అధికా రులు పేర్కొన్నారు. భౌతికశాస్త్రంపై మరింత మంది విద్యార్థుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, భవిష్యత్తులో అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో పాల్గొనేందుకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు.

వార్త సాక్షం
VARTHAA SAKSHAMU
RNI Title Code: APTEL/25/A5153
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# 'వీరభద్రుని రహస్యం' ( జీ 5) సిరీస్ రివ్యూ!

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఒక వెబ్ సిరీస్ ఇప్పుడు 'జీ 5' ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చింది. అనీ .. రఘు కుంచె .. అనూరాధ .. కమల్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ కి, భీమాగాని శ్రీవర్ధన్ రెడ్డి దర్శకత్వం వహించాడు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ సిరీస్, మొత్తం 60 ఎపిసోడ్స్ గా రూపొందినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 10 ఎపిసోడ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇంతవరకూ కథ ఎలా నడిచిందనేది ఇప్పుడు చూద్దాం. అది 'వీరభద్రపురం' అనే ఒక మారుమూల గ్రామం. అడవిని ఆనుకుని ఉన్న గ్రామం అది. ఆ గ్రామానికి యోగానందం( రఘు కుంచె) పెద్దగా ఉంటాడు. అతని తల్లి నాంచారమ్మ (అనూరాధ) పరమ గయ్యాళి. వడ్డీ వ్యాపారం చేస్తూ ఆస్తులు కూడబెడుతుంది. యోగానందం కొడుకు కార్తికేయ .. కూతుళ్లు కల్పన .. మరొకరు కావ్య. పట్నంలో మెడిసిన్ పూర్తి చేసిన కల్పన, అక్కడి నుంచి వస్తూ తన స్నేహితురాలైన 'వెన్నెల' (అనీ)ని వెంటబెట్టుకుని వస్తుంది. ఆ గ్రామస్తులంతా వీరభద్రస్వామిని ఇలవేల్పుగా కొలుస్తుంటారు. ఊరు మధ్యలో మర్రిచెట్టు సన్నిధినే వీరభద్రస్వామి ఆలయంగా వాళ్లంతా భావిస్తూ ఉంటారు. అక్కడే పాతకాలం నాటి ఒక 'ధర్మగంట' వ్రేళ్లడుతూ ఉంటుంది. ఆ ధర్మగంట మ్రోగింది అంటే, అన్యాయానికో .. అక్రమానికో పాల్పడుతున్న వారిని వీరభద్రస్వామి అంతం చేశాడని అర్థం. పొద్దుపోయిన తరువాత ఎవరూ కూడా ఇళ్లనుంచి బయటికి రారు. వీరభద్రస్వామి అంతం చేసినవారికి అంతక్రియలు చేయరు. యోగానందం ఆ శవాన్ని తీసుకుని వెళ్లి 'గద్దల గుట్ట'పై వదిలేసి వస్తుంటాడు. అది ఆ కుటుంబానికి గల శాపం. ఇక తరచూ ఆ గ్రామంపై బందిపోట్లు దాడి చేస్తుంటారు. గ్రామస్తులు దాచుకున్న సొమ్మును దోచేసుకుని వెళు తుంటారు. కల్పనతో పాటు ఆ విలేజ్ లో అడుగుపెట్టిన వెన్నెల అక్కడ జరుగుతున్న తతంగాన్ని గురించి వింటుంది. నిజానికి ఆమె తన తండ్రి రామస్వామి ఆ విలేజ్ లో ఉన్నాడని తెలుసుకుని, అతనిని తీసుకుని వెళ్లడానికి వస్తుంది. ఒక వైపున తండ్రి ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తూనే, మిగతా విషయాలపై ఓ కన్నేస్తుంది. జరుగుతున్న సంఘటనలకు వీరభద్రస్వామి కారకుడైతే, అతనిపైనే యాక్షన్ తీసుకోవాలని పోలీస్ ఆఫీసర్ రవికి ఫిర్యాదు చేస్తుంది. వీరభద్రస్వామికి ఎదురెళ్లవద్దని స్థానికులు చెప్పినా వెన్నెల వినిపించుకోదు. ఆమె తీసుకున్న ఆ నిర్ణయం వలన ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది? కొంతమంది కథను ముగించడం కోసం నిజంగానే వీరభద్రస్వామి రంగంలోకి దిగుతున్నాడా? బందీపోటు దొంగలకు నాయకుడు ఎవరు? వెన్నెల తన తండ్రి జాడ తెలుసుకోగలుగుతుందా? అనేది మిగతా కథ. ఈ కథ 1972 - 1992 మధ్య కాలంలో జరుగుతుంది. వీరభద్రపురంలో అందరికీ ఇలవేల్పుగా ఉన్న వీరభద్రుడి వైపు నుంచి ..ఆ గ్రామాన్ని దోచుకుంటున్న బందిపోట్ల వైపు నుంచి .. ఆ విలేజ్ లో వడ్డీ వ్యాపారం చేసే నాంచారమ్మ వైపు నుంచి .. తన తండ్రి జాడ తెలుకోవడానికి ఆ గ్రామంలోకి అడుగుపెట్టిన వెన్నెల వైపు నుంచి ఈ కథ నడుస్తూ ఉంటుంది. ఈ నాలుగు కోణాల వైపు నుంచి ఆసక్తిని రేకెత్తించడానికి దర్శకుడు తనవంతు ప్రయత్నం చేశాడు. జరుగుతున్న హత్యలకు నిజంగానే వీరభద్రుడు కారకుడా? దోచేసిన సొమ్మును బందిపోట్లు ఎక్కడ దాస్తున్నారు? నాంచారమ్మ దురాశ ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది? వెన్నెల తండ్రి ఎవరు? అతణ్ణి కలుసుకోవడానికి ఆమె ఎందుకు ఆరాట పడుతోంది? అనే అంశాలు కుతూహలాన్ని పెంచుతూ ముందుకు సాగుతుంటాయి. ఈ నాలుగు ట్రాకులతో సంబంధం కలిగిన మిగతా పాత్రలు తెరపైకి వచ్చి వెళు తుంటాయి. వాటిలో కొన్ని ప్రాధాన్యతను కలిగినవి కూడా కనిపిస్తాయి. 'వీరభద్రుని రహస్యం' అనే ఈ సిరీస్ ను చూస్తుంటే, గతంలో జెమినీ టీవీలో వచ్చిన 'మర్మదేశం' సీరియల్ గుర్తుకు వస్తుంది. వీరభద్రస్వామి ఆలయ నేపథ్యం .. అడవిని ఆనుకుని ఉన్న విలేజ్ .. తెల్లగుర్రం .. అందరూ చెప్పుకునే ఓ గుట్ట వంటి నేపథ్యాలతో, గతం - వర్తమానానికి సంబంధించిన కథను పక్కపక్కనే చూపిస్తూ వెళ్లడం వంటి పోలికలతో ఈ సిరీస్ నడవడం కనివి స్తుంది. అయితే ఆ సీరియల్ స్థాయిలో ఈ కథను నడిపించగలిగారా అంటే .. లేదనే చెప్పవలసి ఉంటుంది.






## రాముడిగా మహేశ్, రావణుడిగా ఎన్టీఆర్: వైరల్ అవుతున్న 'రామాయణం' ఏఐ ట్రైలర్

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో రూపొందించిన 'రామాయణం' ఫ్యాన్ మేడ్ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియోలో శ్రీరాముడిగా మహేశ్ బాబును, రావణుడిగా జూనియర్ ఎన్టీఆర్‌ను చూపించడంతో నెటిజన్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణ్' చిత్ర అధికారిక ట్రైలర్ విడుదల కావడానికి కొద్ది రోజుల ముందే ఈ ఏఐ వీడియో వెలుగులోకి రావడం విశేషం.ఓ యూట్యూబ్ ఛానెల్ రూపొందించిన ఈ ట్రైలర్‌లో మహేశ్ బాబు (రాముడు), జూనియర్ ఎన్టీఆర్ (రావణుడు), కీర్తి సురేశ్ (సీత), జాన్వీ కపూర్ (మండోదరి)లను ఏఐ పరిజ్ఞానంతో అత్యంత సృజనాత్మకంగా ఆవిష్కరించారు. ముఖ్యంగా సీతాపహరణం సమయంలో రాముడి వేదనను, పరమ శివభక్తుడిగా రావణుడిని చూపించిన తీరు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.వాస్తవానికి, నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ్' చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రంతోనే సాయి పల్లవి బాలీవుడ్ అరంగేట్రం చేస్తుండటం గమనార్హం. అలాగే హనుమంతుడిగా సన్నీ డియోల్, మండోదరిగా కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు ఈ భారీ ప్రాజెక్టును సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



## "నాకిద్దరు కూతుళ్లు ఉన్నారు.. ఉద్యోగం ఇవ్వండి".. తండ్రి కష్టాలను గుర్తుచేసుకున్న భాగ్యశ్రీ బోర్సే

'లెనిన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి భాగ్యశ్రీ బోర్సే. తాజాగా చిన్ననాటి జీవితంలోని కష్టాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసింది. తాను పుట్టిన వెంటనే తండ్రి ఉద్యోగం కోల్పోయారని, ఆ తర్వాత కుటుంబం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పింది. తమది దిగువ మధ్యతరగతి కుటుంబమని, చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు తమ కోసం ఎంత కష్టపడ్డారో కళ్లారా చూశానని తెలిపింది.దఇంట్లో ప్రతి రూపాయిని ఎంతో జాగ్రత్తగా ఖర్చు చేసేవారని భాగ్యశ్రీ చెప్పింది. రూ.10 పచ్చిమిర్చి, రూ.10 పాలకూర కొనుగోలు చేసిన వివరాలనూ నోట్‌బుక్‌లో రాసుకునేవారని, ఒక వారం రూ.300 ఖర్చయితే తర్వాతి వారం ఎలా గడపాలా అని తల్లిదండ్రులు ఆలోచించేవారని గుర్తు చేసుకుంది. చిన్నతనంలో డబ్బు విలువ తెలియకపోయినా, పెరిగేకొద్దీ తల్లిదండ్రుల కష్టాలు అర్థమయ్యాయని వివరించింది. తన జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేని ఓ సంఘటనను భాగ్యశ్రీ గుర్తు చేసుకుంది. "నాకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.. దయచేసి నాకు ఉద్యోగం ఇవ్వండి" అంటూ తన తండ్రి ఒకరి వద్ద వేడుకున్నారని తెలిపింది. చిన్న వయసులో తండ్రిని ఆ స్థితిలో చూడటం చాలా బాధ కలిగించిందని చెప్పింది. అప్పుడే ఆయన మళ్లీ ఎప్పుడూ అలాంటి పరిస్థితిని ఎదుర్కోకూడదని నిర్ణయించుకున్నానని, జీవితంలో తాను సాధించాలనుకున్న ప్రతి లక్ష్యం వెనుక తల్లిదండ్రులే ప్రేరణగా ఉన్నారని వెల్లడించింది. ఔరంగాబాద్‌కు చెందిన భాగ్యశ్రీ బోర్సే కొంతకాలం నైజీరియాలో చదువుకుని, తర్వాత ముంబైలో మోడలింగ్ ప్రారంభించింది. బాలీవుడ్‌లో చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమెకు రవితేజ సరసన నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. అనంతరం విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని వంటి హీరోలతో నటించింది. ఇటీవల అఖిల్ అక్కినేని సరసన నటించిన 'లెనిన్' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

# 'పెదనాన్నా, మీ ప్రేమ వెలకట్టలేనిది' చిరంజీవి ట్వీట్ పై స్పందించిన అఖిల్

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన 'లెనిన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని అభినందిస్తూ, అఖిల్ నటనపై ప్రశంసల జల్లు కురిపించారు. మెగాస్టార్ స్పందించడంపై అఖిల్ 'ఎక్స్' వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్ర విజయంపై చిరంజీవి "ఎక్స్" వేదికగా స్పందిస్తూ, "లెనిన్ చిత్రానికి వస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అఖిల్ నాకు మరో కొడుకు లాంటి వాడు. ప్రతి సినిమాతో నటుడిగా తను ఎదుగుతుండటం సంతోషాన్నిస్తోంది" అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతతో పాటు సహనటుడు నాగార్జునకు, చిత్ర యూనిట్ సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియ జేశారు. చిరంజీవి చేసిన పోస్ట్‌పై అఖిల్ కృతజ్ఞతలు తెలుపుతూ స్పందించారు. "పెదనాన్నా, మీ ప్రేమ ఎప్పుడూ వెలకట్టలేనిది. మీ మద్దతుకు ధన్యవాదాలు" అని ట్వీట్ చేశారు. ఇంకా సినిమా చూడని వారు థియేటర్లకు వెళ్లి వీక్షించాలని ఈ సందర్భంగా అఖిల్ కోరారు. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'లెనిన్' జూలై 10న విడుదలైంది. ఈ యాక్షన్ డ్రామాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ఈ చిత్రం అఖిల్ కెరీర్‌లోనే భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం తొలి వీకెండ్‌లోనే డిస్ట్రిబ్యూటర్లు తమ పెట్టుబడులను రాబట్టుకోవడం గమనార్హం.



PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.